వాటాల –జారీ

Corporate Accounting
II B.Com

Dr. K. Srinivasa Rao, Ph.D.

Lecturer in Commerce

కంపెనీ నిర్వచనము

భారత కంపెనీల చట్టం 2013 సెక్షన్ 2 (20) ప్రకారం కంపెనీ నిర్వచనం

"సమిష్టి మూలధనం, పరిమిత రుణభాద్యత, పారంపార్యాధికారం, అధికార ముద్ర కలిగి ఉండి, నమోదైన స్వచ్ఛందమైన సంఘమే కంపెనీ."

:కంపెనీ లక్షణాలు:

- న్యాయాత్మక మైన వ్యక్తిత్వము
- పరిమిత రుణభాద్యత
- అధికార ముద్ర
- పారంపర్యాధికారము
- యాజమాన్యము వేరు –నిర్వహణ వేరు
- కంపెనీ నమోదు చేయాలి
- వాటాలను బదిలీ చేసుకోవచ్చు

:కంపెనీ –వాటాలు- రకాలు:

- **ఈక్విటీ వాటాలు**
- **అధిక్యపు వాటాలు**

సంచిత ఆధిక్యపు వాటాలు

అసంచిత ఆధిక్యపు వాటాలు

విమోచనీయ ఆధిక్యపు వాటాలు

అవిమోచనీయ ఆధిక్యపు వాటాలు

మార్చుకోవడానికి వీలున్న ఆధిక్యపు వాటాలు

మార్చుకోవడానికి వీలులేని ఆధిక్యపు వాటాలు

: వాటాలను జారీచేయడం :

వాటాలను సమమూల్యమునకు జారే చేయడం:

కంపెనీ, వాటా ముద్రిత విలువకు వాటాలను జారీ చేస్తే, వాటాలను సమ మూల్యమునకు జారీ చేయడం అని అంటారు.

ఉదాహరణకు ఒక కంపెనీ వాటా ముద్రిత విలువ పదిరూపాయలు. కంపెనీ ఆ వాటాను పది రూపాయకలకే ప్రజలకు జారీ చేస్తే, వాటాలను సమమూల్యమునకు జారీ చేయడం అని అంటారు.

: వాటాలను జారీచేయడం :

డిస్కౌంట్ తో జారీ చేయడం

కంపెనీ వాటాలను ముద్రిత విలువ కంటే తక్కువ విలువకు జారీ చేస్తే దానిని వాటాలను డిస్కౌంట్ తో జారీ చేయడం అంటారు.

ముద్రిత విలువకు, జారీ విలువకు మధ్యగల తేడాను డిస్కౌంట్ అంటారు.

డిస్కౌంట్ తో జారీ చేయడానికి క్రింది నిబంధనలను పాటించాలి:

- మొదటిసారిగా వాటాలను జారీ చేసేటప్పుడు డిస్కౌంట్ ను అనుమతించరాదు.
- వాటాలను డిస్కౌంట్ తో జారీ చేయడానికి సాధారణ సమావేశంలో తీర్మాణం చేయాలి.
- వాటాలను డిస్కౌంట్ తో జారీ చేయడానికి కంపెనీ లాబోర్డు అనుమతి అవసరం.
- డిస్కౌంట్ రేటు పది శాతానికి మించకూడదు.

: వాటాలను జారీచేయడం :

వాటాలను ప్రీమియంతో జారీ చేయడం:

మంచి పేరు ప్రతిష్టలు కలిగి, మంచి భవిష్యత్తు గల కంపెనీలు తమ వాటాలను ముద్రిత విలువల కంటే అధిక విలువకు జారీ చేస్తారు. ముద్రిత విలువకు, అధిక విలువకు మధ్యగల తేడాను ప్రీమియం అంటారు. ఈ ప్రీమియం మొత్తాన్ని వాటా ప్రీమియం ఖాతాకు క్రెడిట్ చేస్తారు.

వాటా ప్రీమియం క్రింది విధంగా ఉపయోగించాలి.

- **వాటాలు లేదా డిబేంచర్లు జారీ చేసినపుడు అయిన ఖర్చులను లేదా డిస్కౌంటును రద్దు చేయడానికి**
- **విమోచనీయ వాటాలను లేదా డిబేంచర్లను తిరిగి చెల్లించేటప్పుడు, ప్రీమియం చెల్లించడానికి**
- **బోనస్ వాటాలను జారీ చేయడానికి**
- **కంపెనీ ప్రాధమిక ఖర్చులను రద్దు చేయడానికి**

: వాటాల జప్తు:

సాధారణంగా కంపెనీ వాటాదారుడు పిలుపు సొమ్ము చెల్లించక పోతే అతని వాటాలను స్వాధీనం చేసుకొంటుంది. దీనినే వాటాల జప్తు అని అంటారు.

కంపెనీల చట్టం 2013 లో ఎక్కడా వాటాల జప్తు గురించి పేర్కొనలేదు . అందువల్ల ప్రతి కంపెనీ జప్తు విధానమును తన నియమావళిలో పొందు పరచాలి. జప్తు చేసే అధికారం డైరెక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది. వాటాలను జప్తు చేయాలంటే డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఒక తీర్మాణాన్ని ఆమోదించాలి. కంపెనీ నియమావళి అనుమతిస్తే, నిబంధనలను అనుసరించి వాటాలను జప్తు చేయవచ్చు. కంపెనీ నియమావళిలో వాటాల జప్తుకు సంబంధించిన నిబంధనలు లేకపోతే, కంపెనీల చట్టం 2013, షెడ్యూలు 1 లోని జప్తుకు సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయి. అవి.

: వాటాల జప్తు:

వాటాలను జప్తు చేయగానే వాటాదారుడు సభ్యత్వాన్ని కోల్పోతాడు. అతని పేరును సభ్యుల రిజిస్టరు నుండి తొలగించబడుతుంది. జప్తు చేసిన వాటాలపై అప్పటి వరకు వాటాదారుడు చెల్లించిన సొమ్ము కంపెనీకి చెందుతుంది. ఇది కంపెనీకి లాభం. ఇలాంటి లాభము మూలధన లాభమవుతుంది. దీనిని వాటాల జప్తు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

: వాటాల జప్తు:

జప్తు చేసిన వాటాలను కంపెనీ రద్దు చేయవచ్చు. లేదా నియమావళి అనుమతిస్తే తిరిగి జారీ చేయ వచ్చు. జప్తు చేసిన వాటాలను డిస్కౌంట్ తో తిరిగి జారీ చేసినప్పుడు అనుమతించిన డిస్కౌంట్ ఇంతకు ముందు జప్తు చేసిన వాటాల మీద వసూలు అయిన సొమ్ముకు మించ రాదు. వాటాలను డిస్కౌంట్ తో తిరిగి జారీ చేసినపుడు అనుమతించిన డిస్కౌంట్ ను జప్తు ఖాతాలో ఉన్న మొత్తము నుండి డెబిట్ చేయాలి.

: పిలుపుల బకాయిలు:

కేటాయింపు మీదగాని, పిలుపులపై గాని ఏదైనా మొత్తాన్ని చెల్లించాల్సిందిగా వాటాదారులను కంపెనీ పిలిచినపుడు వాటాదారులు చెల్లించక పోతే ఆ మొత్తాన్ని పిలుపుల బకాయిలు అంటారు. అలాంటి పిలుపుల బకాయిలపై డైరెక్టర్లు కోరుకుంటే, కంపెనీ నియమావళి అనుమతిస్తే, అయిదు శాతం వడ్డీని ఆ మొత్తం బకాయిగా నిలిచిన కాలానికి వాటాదారులపై చార్జి చేయవచ్చు.

: ముందుగా వచ్చిన పిలుపులు:

ఏదైనా పిలుపుపై పైకాన్ని చెల్లించాల్సిందిగా కంపెనీ వారు. కోరినపుడు, వాటాదారులు సంబంధిత పిలుపుల మొత్తంతో పాటు భవిష్యత్తులో చెల్లించాల్సిన పిలుపుల మొత్తాలను కూడా ముందుగా చెల్లించడం జరిగితే అలాంటి మొత్తాన్ని ముందుగా వచ్చిన పిలుపుల మొత్తం అని అంటారు. ముందుగా వచ్చిన పిలుపుల మొత్తాన్ని, ముందుగా వచ్చిన పిలుపుల ఖాతా పేరుతో ఉన్న ప్రత్యేకమైన ఖాతాలో క్రెడిట్ చేస్తారు.

:ప్రోరేటా పద్ధతి:

కంపెనీ జారీ చేసిన వాటాల కంటే వాటాలు కావాలని వచ్చిన ధరఖాస్తులు తక్కువగా వుంటే, వాటాలను కేటాయించడం అంత కష్టము కాదు. అయితే ఒక్కొక్కప్పుడు జారీ చేసిన వాటాల కంటే ఎక్కువ వాటాలకు ధరఖాస్తులు రావచ్చు. ఈ విధముగా జారీ చేసిన వాటాల కంటే ఎక్కువ ధరఖాస్తులు రావడాన్ని హెచ్చు చందా అంటారు. కంపెనీ డైరెక్టర్లు, ఎక్కువగా వచ్చిన వాటా ధరఖాస్తులను ఏ కారణం చూపకుండా తిరస్కరించవచ్చు, లేదా ప్రోరేటా పద్ధతిలో కేటాయించవచ్చు. ధరఖాస్తుదారులు కోరిన వాటాలకు, జారీ చేసిన వాటాలకు నిష్పత్తి కనుక్కొని ఆ నిష్పత్తిలోనే వాటాలను కేటాయింపు చేసినట్లయితే, ఆ పద్ధతిని ప్రోరేటా పద్ధతిలో కేటాయింపు జరపడమని అంటారు.

:వాటాల జారీ – వాయిదాలు:

- ధరఖాస్తు
- కేటాయింపు
- మొదటి పిలుపు
- రెండవ పిలుపు లేదా తుది పిలుపు

:వాటా మూలధము – చూపు విధము:

- అధీకృత మూలధనము
- జారీ చేసిన మూలధనము
- చందా అయిన మూలధనము
- పిలిచిన మూలధనము
- చెల్లించిన మూలధనము

Thank You